నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

nipuna
Every Wednesday Free Supplement

03.
25 డిసెంబర్ 2024
పేజీలు 8


**కిరణ్ మజుందర్ షా**


బయోకాన్ గ్రూప్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందర్ షాకు ప్రతిష్ఠాత్మక జంషెడ్ జీ టాటా అవార్డ్ దక్కింది. ఇండియన్ సొసైటీ ఫర్ క్వాలిటీ ఈ అవార్డ్‌ను ఇస్తుంది.

**తులసి గౌడ:** వృక్ష దేవతగా పేరు పొందిన తులసి గౌడ మరణించారు. ఆమె కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేసినందుకు ఆమె 2021లో పద్మశ్రీ అందుకున్నారు.

# ‘ఏ ప్యాషన్ ఫర్ డాన్స్’ అనే పుస్తకాన్ని రచించింది ఎవరు?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**కరెంట్ అఫైర్స్**

1. రాష్ట్ర ఆహార భద్రత సూచిక 2023-24లో మొదటి మూడు ర్యాంకులు పొందిన రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల సరైన క్రమాన్ని గుర్తించండి?
   1) కేరళ, తమిళనాడు, జమ్మూ కశ్మీర్
   2) కేరళ, తమిళనాడు, గుజరాత్
   3) కేరళ, గుజరాత్, జమ్మూ కశ్మీర్
   4) కేరళ, గుజరాత్, తమిళనాడు
2. ఇటీవల అండమాన్, నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును కేంద్ర ప్రభుత్వం ఏ పేరుగా మార్చింది?
   1) స్వరాజ్యం 2) శ్రీవిజయనగరం
   3) శ్రీవిజయపురం 4) శ్రీగంగానగర్
3. ఇటీవల గుజరాత్‌లోని సూరత్‌లో ప్రధాని మోదీ ప్రారంభించిన ‘నీటి సంరక్షణ ప్రజా భాగస్వామ్య కార్యక్రమం’ ఏ ప్రచారానికి సంబంధించినది?
   1) జల శక్తి అభియాన్
   2) జల క్రాంతి అభియాన్
   3) అటల్ గ్రౌండ్ వాటర్ స్కీమ్
   4) ఏదీకాదు
4. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో సైనిక పాఠశాలను ఎవరు ప్రారంభించారు?
   1) ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్
   2) రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
   3) ప్రధాని మోదీ
   4) రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
5. దేశంలో విపత్తు ప్రమాద నిర్వహణ కోసం బీమా పరిష్కారాన్ని అమలు చేసిన మొదటి రాష్ట్రం ఏది?
   1) న్యూఢిల్లీ 2) మణిపూర్
   3) లడఖ్ 4) నాగాలాండ్
6. మూడు కొత్త క్రిమినల్ చట్టాలను సజావుగా అమలు చేయడం కోసం ఏ అప్లికేషన్లను ప్రారంభించలేదు?
   1) ఈ-సాక్షి 2) న్యాయ్ సేతు
   3) ఈ-సమన్స్ 4) ఈ-ఎఫ్ఐఆర్
7. లడఖ్‌లో ఐదు కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. కింది ఏ జిల్లాలను చేర్చలేదు?
   1) జన్‌స్కార్ 2) షోపియన్
   3) నుబ్రా 4) చాంగ్‌తాంగ్
8. దేశంలో మొదటి స్కిల్ ఇండియా సెంటర్‌ను ఎక్కడ ప్రారంభించారు?
   1) ఒడిశా 2) జార్ఖండ్
   3) కేరళ 4) ఉత్తరప్రదేశ్
9. కింది వాటిలో సరైనవి గుర్తించండి?
   ఎ. 9వ రైసీనా డైలాగ్ 2024లో నిర్వహించింది- భోపాల్
   బి. 9వ రైసీనా డైలాగ్-2024 థీమ్ ‘చతురంగ: సంఘర్ష్, పోటీ, సహకారం, నిర్మాణం’
   1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు
10. జాయింట్ మిలిటరీ ఎక్సర్‌సైజ్ ‘డెజర్ట్ సైక్లోన్-2024’ భారత్, ఏ దేశం మధ్య నిర్వహించారు?
   1) జర్మనీ 2) సౌదీ అరేబియా
   3) యూఎస్ఏ 4) యూఏఈ
11. 2024, సెప్టెంబర్‌లో విడుదల చేసిన ‘అఫీషియల్ ఎయిర్‌లైన్ గైడ్ (ఓఏజీ)’ నివేదిక ప్రకారం అత్యుత్తమ కనెక్టివిటీలో ప్రపంచ వ్యాప్తంగా 24వ స్థానంలో ఉన్న భారతీయ విమానాశ్రయం ఏది?
   1) ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం
   2) కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం
   3) రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
   4) ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
12. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి?
   ఎ. జార్ఖండ్‌లోని అత్యంత ప్రసిద్ధ పండుగల్లో ‘కర్మ’ ఒకటి
   బి. ఇటీవల భారతదేశ పబ్లిక్ సర్వీస్ బ్రాడ్ కాస్టర్ ‘దూరదర్శన్’ తన 75వ వార్షికోత్సవాన్ని నిర్వహించింది
   1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు
13. టైమ్ మ్యాగజైన్ ‘వరల్డ్ స్ బెస్ట్ కంపెనీస్ ఆఫ్-2024’ జాబితాకు సంబంధించి కింది వాటిలో సరైనవి?
   ఎ. అమెరికాకు చెందిన ‘యాపిల్’ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది
   బి. ‘ఇన్ఫోసిస్’ ఈ జాబితాలో భారతదేశం నుంచి 1వ ర్యాంక్ పొందిన సంస్థ
   1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు
14. ఇటీవల ‘పొలారిస్ డాన్ మిషన్’ను ఎవరు ప్రారంభించారు?
   1) నాసా 2) స్పేస్ ఎక్స్
   3) యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ
   4) ఇస్రో
15. పారిస్ పారాలింపిక్స్-2024 పతకాల సంఖ్య ప్రకారం కింది దేశాలను అవరోహణ క్రమంలో అమర్చండి?
   ఎ. యూఎస్ బి. బ్రెజిల్
   సి. గ్రేట్ బ్రిటన్ డి. నెదర్లాండ్స్
   1) బి, ఎ, డి, సి 2) సి, ఎ, డి, బి
   3) బి, డి, ఎ, సి 4) సి, డి, ఎ, బి
16. 2024, సెప్టెంబర్‌లో ‘హెడ్‌క్వార్టర్స్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ (హెచ్‌క్యూ ఐడీఎస్)’ ద్వారా త్రివిధ దళాల సీనియర్ అధికారుల కోసం ‘జాయింట్ ఆపరేషనల్ రివ్యూ అండ్ ఎవాల్యుయేషన్’ కార్యక్రమం ఎక్కడ జరిగింది?
   1) ఆగ్రా 2) న్యూఢిల్లీ
   3) మేఘాలయ 4) హైదరాబాద్
17. 2024, సెప్టెంబర్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీంకోర్టు జెండా, చిహ్నాన్ని ఆవిష్కరించారు. సుప్రీంకోర్ట్ కొత్త జెండా లక్షణాలు ఏవి?
   ఎ. అశోక చక్రం
   బి. సుప్రీంకోర్టు భవనం
   సి. భారత రాజ్యాంగం
   1) ఎ, బి 2) ఎ, సి
   3) బి, సి 4) ఎ, బి, సి
18. ఇటీవల ఆర్థిక మంత్రిత్వ శాఖ నాలుగు కంపెనీలకు ప్రతిష్ఠాత్మక ‘నవరత్న’ హోదాను ప్రకటించింది. వాటి స్థాపన కాలక్రమానుసారం వాటిని అమర్చండి?
   ఎ. రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (రైల్‌టెల్)
   బి. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈసీఐ)
   సి. నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌పీసీ)
   డి. సట్లెజ్ జల విద్యుత్ నిగం (ఎస్‌జేవీఎన్)
   1) బి, ఎ, డి, సి 2) సి, ఎ, డి, బి
   3) బి, డి, ఎ, సి 4) సి, డి, ఎ, బి
19. ఇటీవల వార్తల్లో నిలిచిన ‘పరివేష్ 2.0’ పోర్టల్‌ను ఏ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది?
   1) పర్యావరణ, అటవీ, వాతావరణ
   2) సైన్స్ అండ్ టెక్నాలజీ
   3) వ్యవసాయ
   4) వాణిజ్యం, పరిశ్రమలు
20. కేంద్ర మంత్రివర్గం ప్రభుత్వ ఉద్యోగుల కోసం ‘యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్’కు ఆమోదం తెలిపింది. ఈ పథకానికి సంబంధించి కింది వాటిలో ఎన్ని వాక్యాలు సరైనవి?
   ఎ. ఈ పథకం కింద గత 12 నెలల బేసిక్ జీతంలో 25 శాతం 25 ఏళ్ల సర్వీస్ తర్వాత పెన్షన్‌గా ఇస్తారు
   బి. కనీసం 10 సంవత్సరాల సేవ తర్వాత పదవీ విరమణ చేసిన తర్వాత కనీస పెన్షన్ రూ.10,000 హామీ ఇస్తుంది
   సి. ఈ పథకం 2025, జనవరి 1 నుంచి అమల్లోకి వస్తుంది
   1) రెండు 2) ఒకటి
   3) ఏదీకాదు 4) మూడు




21. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి?
   ఎ. ఇది భారతదేశ మొట్టమొదటి పునర్వినియోగ హైబ్రిడ్ రాకెట్
   బి. దీన్ని తమిళనాడు ఆధారిత స్టార్టప్ స్పేస్ జోన్ ఇండియా మార్టిన్ గ్రూప్‌తో కలిసి అభివృద్ధి చేసింది
   1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు
22. పారిస్ పారాలింపిక్స్ 2024 ప్రారంభ వేడుకలో భారత జెండాను మోసిన వారు ఎవరు?
   1) అవని లేఖరా, మనీష్ నర్వాల్
   2) సుమిత్ అంటిల్, భాగ్యశ్రీ జాదవ్
   3) సుమిత్ అంటిల్, అవని లేఖరా
   4) భాగ్యశ్రీ జాదవ్, మనీష్ నర్వాల్
23. ‘ఈవోఎస్-08’ ఉపగ్రహానికి సంబంధించి కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి?
   ఎ. ఇది దేశంలోని అతి చిన్న రాకెట్ ఎస్ఎస్ఎల్‌వీ-డీ3 ద్వారా విజయవంతంగా ప్రయోగించారు
   బి. దీని ఈవోఐఆర్ పేలోడ్ గగన్‌యాన్ మిషన్‌కు సంబంధించిన అతినీలలోహిత కిరణాలను పర్యవేక్షిస్తుంది
   1) ఎ 2) బి
   3) ఎ, బి 4) ఏదీకాదు
24. కింది జతల్లో ఎన్ని సరిగ్గా సరిపోలాయి?
   ఎ. నంజనాయన్ పక్షుల అభయారణ్యం- తమిళనాడు
   బి. కాజువేలీ పక్షుల అభయారణ్యం- కర్ణాటక
   సి. తవా రిజర్వాయర్- మధ్యప్రదేశ్
   1) ఒకటి 2) రెండు
   3) మూడు 4) ఏదీకాదు
25. కింది ప్రకటనల్లో సరైనవి?
   ప్రకటన-1: పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్ 6 పతకాలతో పతకాల పట్టికలో 48వ స్థానంలో నిలిచింది
   ప్రకటన-2: పారిస్ ఒలింపిక్స్ 2024లో యూఎస్ మొత్తం 126 పతకాలతో 40 స్వర్ణాలతో పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది
   1) ప్రకటన-1, 2 సరైనవి
   2) ప్రకటన-1, 2 తప్పు
   3) ప్రకటన-1 సరైనది
   4) ప్రకటన-2 సరైనది
26. ఇటీవల వార్తల్లో నిలిచిన ‘మునాల్ శాటిలైట్’ ఏ దేశానికి చెందినది?
   1) శ్రీలంక 2) మయన్మార్
   3) నేపాల్ 4) భూటాన్
27. 2024, ఆగస్టులో ఆర్‌బీఐ పన్ను చెల్లింపుల యూపీఐ లావాదేవీ పరిమితిని రూ. లక్ష నుంచి ఎంత మొత్తానికి పెంచింది?
   1) రూ. 3 లక్షలు 2) రూ. 5 లక్షలు
   3) రూ. 8 లక్షలు 4) రూ. 10 లక్షలు
28. బిమ్‌స్టెక్‌కు సంబంధించి సరైనవి?
   ఎ. ఇటీవల భారతదేశం న్యూఢిల్లీలో మొదటి బిమ్‌స్టెక్ వాణిజ్య శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహించింది
   బి. ఈ ఉప ప్రాంతీయ సంస్థ బ్యాంక్ డిక్లరేషన్ ద్వారా 1967లో స్థాపించారు
   1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు
29. ఇటీవల యామినీ కృష్ణమూర్తి మరణించారు. ఆమెకు సంబంధించి కింది వాక్యాల్లో సరైనవి?
   ఎ. ఆమె ప్రముఖ భరతనాట్యం, కూచిపూడి నృత్యకారిణి
   బి. ఎ ప్యాషన్ ఫర్ డాన్స్ అనే పుస్తకాన్ని ఆమె రచించారు
   1) ఎ 2) బి
   3) ఎ, బి 4) ఏదీకాదు
30. కింది ప్రకటనల్లో సరైనవి?
   ప్రకటన-1: ఇటీవల అసోం ‘మొయిడమ్స్’ సాంస్కృతిక వర్గం కింద భారతదేశ ప్రతిష్ఠాత్మక 43వ యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం హోదాను పొందింది
   ప్రకటన-2: యునెస్కోను 1948లో స్థాపించారు
   1) ప్రకటన-1 సరైనది
   2) ప్రకటన-1, 2 తప్పు
   3) ప్రకటన-1, 2 సరైనవి
   4) ప్రకటన-2 సరైనది
31. ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభా అంచనాలు 2024 నివేదిక ప్రకారం 2060 నాటికి భారత జనాభా ఎలా ఉంటుంది?
   1) 1.7 బిలియన్ 2) 1.9 బిలియన్
   3) 2 బిలియన్ 4) ఏదీకాదు
32. ఎస్‌డీజీ ఇండియా ఇండెక్స్ 2023-24కు సంబంధించి కింది వాక్యాల్లో ఎన్ని సరైనవి?
   ఎ. దీన్ని ఇటీవల నీతి ఆయోగ్ విడుదల చేసింది
   బి. ఈ ఏడాది సూచీలో బీహార్, జార్ఖండ్ అధ్వాన్నంగా ఉన్నాయి
   సి. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ)పై జాతీయ, ఉప జాతీయ పురోగతిని కొలవడానికి ఈ సూచిక దేశ ప్రాథమిక సాధనం
   1) ఒకటి 2) రెండు
   3) మూడు 4) ఏదీకాదు
33. ఇటీవల భారతదేశ మొదటి సౌర మిషన్ ఆదిత్య ఎల్1 అంతరిక్ష నౌక సూర్యుని చుట్టూ దాని మొదటి కక్ష్యను పూర్తి చేసింది. ఇది ఎప్పుడు ప్రారంభమైంది?
   1) 2022, సెప్టెంబర్ 2
   2) 2023, జూన్ 2
   3) 2023, సెప్టెంబర్ 2
   4) 2022, జూలై 2
34. 18వ లోక్‌సభలో మొత్తం 543 స్థానాల్లో ఎంత మంది మహిళలు ఎన్నికయ్యారు?
   1) 70 2) 74 3) 75 4) 76
35. 2024, జూన్‌లో ఉల్లాస్ నవ్ భారత్ అక్షరాస్యత కార్యక్రమం కింద ఏ రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలు పూర్తిస్థాయి అక్షరాస్యతను సాధించాయి?
   1) లడఖ్ 2) కేరళ
   3) ఉత్తరప్రదేశ్ 4) గుజరాత్
36. ఇటీవల వార్తల్లో నిలిచిన భారత ప్రభుత్వ ఆపరేషన్ సద్భావ్ దేనికి సంబంధించింది?
   1) ఇజ్రాయెల్‌లో మానవతావాద సహాయ చర్య
   2) సిరియాలో మానవతా సహాయ చర్య
   3) ఫిరోజ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతంలో మానవతా సహాయం
   4) యాగీ తుఫాన్ ప్రభావిత దేశాల్లో మానవతా సహాయం
37. ఇటీవల అంతర్జాతీయ సోలార్ ఫెస్టివల్ 2024 ఎక్కడ నిర్వహించారు?
   1) గురుగ్రామ్ 2) న్యూఢిల్లీ
   3) జైపూర్ 4) జోద్‌పూర్
38. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌లో పూర్తి సభ్యునిగా 101వ దేశం?
   1) నేపాల్ 2) తైవాన్
   3) పెరూ 4) అల్జీరియా
39. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి?
   ఎ. మూడో వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్ 2024ను భారతదేశం నిర్వహించింది
   బి. ఈ సమ్మిట్ థీమ్ ‘యాన్ ఎంపవర్డ్ గ్లోబల్ సౌత్ ఫర్ ఎ సస్టెయినబుల్ ఫ్యూచర్’
   1) ఎ 2) బి
   3) ఎ, బి 4) ఏదీకాదు
40. భారత మొదటి విదేశీ జన్ ఔషధి కేంద్రాన్ని ఏ దేశంలో ప్రారంభించారు?
   1) శ్రీలంక 2) యూఏఈ
   3) మాల్దీవులు 4) మారిషస్

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-1, | 2-3, | 3-1, | 4-1, | 5-4, |
| 6-4, | 7-2, | 8-1, | 9-2, | 10-4, |
| 11-4, | 12-1, | 13-1, | 14-2, | 15-2, |
| 16-2, | 17-4, | 18-4, | 19-1, | 20-2, |
| 21-3, | 22-2, | 23-1, | 24-2, | 25-4, |
| 26-3, | 27-2, | 28-1, | 29-3, | 30-1, |
| 31-1, | 32-3, | 33-4, | 34-2, | 35-1, |
| 36-4. | 37-2, | 38-1, | 39-3, | 40-4, |


ప్రకాశ్,
ఏమర్స్ విల్
హైదరాబాద్